ప్రజాశక్తి

మంగళవారం 28 నవంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

హాజరైన జనం

మోడీ విధానాలపై చిత్రం

మహాధర్నాలో కార్మిక, కర్షక సంఘాల నేతలు

మోడీ విధానాలపై చిత్రాలు

మహా ఐక్యత

- 'జై కార్మిక...జై కర్షక...' నినాదాల హోరులో మునిగిన నగరం
- కిక్కిరిసిన జింఖానా మైదానం
- 'బిజెపిని గద్దె దించుదాం..దేశాన్ని కాపాడుకుందా' అని ప్రతిన
- రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో ముందుకు సాగుతామని గర్జించిన కార్మిక, కర్షక లోకం

(పూర్తి వివరాలు, చిత్రాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

కార్మికులు, కర్షకుల 'మహా ఐక్యత' వెల్లివిరిసింది. 'జై కార్మికా...జై కర్షకా...' నినాదాల హోరుతో జింఖానా మైదానం హోరెత్తింది. వేలాది మంది కార్మికులు, కర్షకులతో కిక్కిరిసింది. 'బిజెపిని గద్దె దించుదాం..దేశాన్ని కాపాడుకుందా' అని కార్మిక, కర్షకం లోకం ప్రతినబూనింది. రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో ముందుకు సాగుతామని స్పష్టం చేసింది. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా సంయుక్త ఆధ్వర్యాన సోమవారం నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో చేపట్టిన 48 గంటల మహాధర్నాకు వేలాది మంది తరలివచ్చారు. మోడీ వ్యతిరేక నినాదాలతో చేపట్టిన మహాధర్నాతో నగరం దద్దరిల్లింది. కళాకారుల ప్రదర్శనలు, పాటలతో మైదానం కోలాహలంగా మారింది. మహాధర్నాను ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రారంభించారు. "జై కార్మికా...జై కర్షకా...కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలి' అని నేతలు చేసిన నినాదాలను వేలాది మంది అనుకరించడంతో ప్రాంగణం మారుమోగింది. నేతల ప్రసంగాల మధ్య అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో మహాధర్నా సాగింది. మోడీ పాలనలో ధరలు, రైతుల ఆత్మహత్యలు, కరువు, వరదలు, రైతు వ్యతిరేక చట్టాలు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రుణాల రద్దు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విక్రయిస్తున్న తీరు, అదానీకి దేశ సందపను ప్రధాని మోడీ దోచి పెడుతున్న తీరు తదితర అంశాలను కళ్లకు కట్టినట్లుగా ఏర్పాటు చేసిన పలు చిత్రాలు అందరినీ ఆలోచింపజేశాయి. కళాకారులు వేదికపై గజ్జకట్టి, డప్పుకొట్టి 'ధూమ్-దామ్' నిర్వహించడం వంటి అంశాలు స్ఫూర్తిని నింపాయి.

విజయవాడ దుర్గాఘాట్‌లో స్నానాలు ఆచరిస్తున్న జనం

నదీ తీరం, బీచ్‌లు కిటకిట

- భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి స్నానాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం కృష్ణా నది, సముద్ర తీరంలో స్నానాల కోసం జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విజయవాడ నగరంలోని ఘాట్లు, బందరులోని మంగినపూడి బీచ్, హంసలదీవి బీచ్ లక్షలాది మంది స్నానాలు ఆచరించారు. దుర్గగుడి ఇంద్రకీలాద్రి దిగువన దుర్గాఘాట్, భవానీపురం భవానీఘాట్, పున్నమి ఘాట్లలో నదిలో స్నానాలు ఆచరించేందుకు ప్రజలు తెల్లవారు జామునుంచే తరలివచ్చారు. ఈ నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. దుర్గాఘాట్లో జల్లు స్నానాల ఏర్పాటు కూడా చేశారు. పిల్లలు, మహిళలు, వృద్ధులతో సహా తరలివచ్చి స్నానాలు ఆచరించారు. కార్తీకమాసం కావటంతో ముఖ్యంగా భవానీ మాలాధారులతో పాటు అయ్యప్ప ప్రతి నిత్యం నదీ స్నానాలు చేస్తుంటారు. కరోనా అనంతరం ఇటీవలనే దుర్గాఘాట్లో స్నానాలకు అధికారులు అవకాశం కల్పించారు. వెస్ట్ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డితోపాటు పోలీసు సిబ్బంది, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారి రమాదేవి పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. ముందస్తుగా గజ ఈతగాళ్లను, బోట్లతో పర్యవేక్షణ ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు శానిటరీ సిబ్బందితో ఘాట్ల వద్ద చెత్తా చెదారం తొలగింపు పనులు చేపట్టారు.

అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పాలన

- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - విజయవాడ : బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. విజయవాడ స్వరాజ్యమైదానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం పనులను సోమవారం కొట్టు సత్యనారాయణతోపాటు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పరిశీలించారు. పనుల సత్వర పూర్తికి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని ఆకళింపు చేసుకొని సామాజిక అంతరాలను తొలగింపునకు, సమసమాజ స్థాపనతో సామాజిక సాధికారత కల్పనకు సిఎం కృషిచేస్తున్నారని (మిగతా 6లో)

నత్తనడకన భవనాల నిర్మాణం

- సచివాలయాలు, ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌ల నిర్మాణంలో జాప్యం
- బిల్లుల చెల్లింపు పెండింగ్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాల్లో పూర్తయిన పనులకు బిల్లులు సకాలంలో విడుదలవ్వడం లేదు. జిల్లా అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నా భవనాల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. తాజాగా పూర్తయిన భవన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు నెలన్నరగా నిలిచిపోయాయి. దీంతో వర్కులు ముందుకు సాగడం లేదు. బిల్లులు సకాలంలో విడుదలవ్వకపోవడంతో మూడేళ్ళ నాడు నిర్మాణాలు మొదలైన భవనాలు అందుబాటులోకి రాలేదు. కొన్ని ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతుండగా, మరికొన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోనే ఆయా శాఖల కార్యకలాపాలు కొనసాగాల్సి వస్తోంది.

జిల్లాలో 1,033 కార్యాలయాల భవన నిర్మాణాలకు 2020 మే 18న ఆమోదం వచ్చింది. కొద్దినెలలకే కరోనా కారణంగా లాక్‌డౌన్ పెట్టడంతో నిర్మాణాలు ముందుకు సాగలేదు. ఆ తర్వాత భవన నిర్మాణ వర్కులకు బిల్లులు మంజూరు నిలిచిపోయింది. చాలా కాలం పునాదులకే పరిమితమయ్యాయి. తర్వాత కొంత మేర నిధులు విడుదలవ్వడంతో బిల్లులు చెల్లించారు. నిర్మాణ పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే జిల్లాలో 387 సచివాలయాలకు 189, 378 ఆర్బీకెలకు 113, 268 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు 69 పూర్తయ్యాయి. రూ. 159.71 కోట్ల విలువైన 371 కార్యాలయ భవనాలను నిర్మించారు. తాజాగా పూర్తయిన వర్కులకు సంబంధించి రూ. 7 కోట్ల 37 లక్షలు బిల్లులు 45 రోజులుగా నిలిచిపోయాయి. దీంతో మరోసారి భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నిలిపివేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వర్కుకు ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటును జత చేసి సచివాలయాలు ఆర్బీకెలు నిర్మాణాలు, కేంద్ర ప్రభుత్వం హెల్త్ మిషన్ నిధులతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టింది. బిల్లులు సకాలంలో విడుదలవ్వకపోవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూడేళ్ళయినా మూడో వంతు నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి మిగిలిన భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుతున్నారు.

భవనాలు	సంఖ్య	పూర్తయినవి	అసంపూర్తిగా ఉన్నవి
గ్రామ సచివాలయాలు	387	189	198
రైతు భరోసా కేంద్రాలు	378	113	265
వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు	268	069	199
మొత్తం	1,033	371	662

9 వరకు కొత్త ఓటర్ల నమోదు : ఎసిజి

మాట్లాడుతున్న ఎసిజి

ప్రజాశక్తి-విజయవాడ: కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వచ్చే నెల 9వ తేదీ వరకు జరుగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్), తూర్పు నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె శకుంతల కోరారు. స్థానిక ఆంధ్రలయోల కళాశాలలో ఓటు ప్రాధ్యాతన, దాని నమోదు ప్రక్రియపై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ...18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు ఫారమ్ 6 ద్వారా కొత్త ఓటర్లగా నమోదు చేసుకోవాలని కోరారు. సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఓటుకు అర్హులయిన వారి వద్ద నుంచి కొత్త ఓటర్లగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఓట్ హెల్‌లైన్ యాప్ ద్వారా పారం -6ను పూర్తి చేసి కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విఎంసి స్పందనకు 18 అర్జీలు

అర్జీలు స్వీకరిస్తున్న మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజాసమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం అని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఆయా విభాగాల ఉన్నతాధికారులతో కలిసి సోమవారం నగర మేయర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సమస్యలకు సంబంధించి నగర వ్యాప్తంగా 18 ఫిర్యాదులు అందినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన వినతిపత్రాల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సిపి కార్యాలయంలో స్పందన : పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ (క్రైమ్స్) పి.వెంకటరత్నం స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులు స్వీకరించి, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాధితులతో మాట్లాడి, వికలాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబం ధించినవి 16 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, సివిల్ వివాదాలకు సంబంధించినవి 16, వివిధ మోసాలకు సంబంధించినవి 15, ఇంటి అద్దెకు సంబంధించి 1, దొంగతనంకు సంబంధించి 1, త్వరిత గతిన పరిష్కరించాల్సిన కేసులకు సంబంధించి 1 ఫిర్యాదు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు, మొత్తం 68 ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: అనాసాగరం 20వ వార్డులో సిసి రోడ్, డ్రైనేజీ నిర్మాణ పనులకు నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు రూ.8.30 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం పాల్గొన్నారు.

కలెక్టర్ పనితీరు ప్రశంసనీయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ తన పనితీరుతో జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న కలెక్టర్ పి. రాజబాబు అభినందనీయులని ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ రాజా బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఉయ్యూరు కు చెందిన ఉపాధ్యాయులు పులవర్తి ఎలీషా కలెక్టర్ చిత్రపటాన్ని గీసి ఆయనకు బహుకరించారు. నేతలు ఎం. వెంకటేశ్వరరావు ,మాచవరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారాయణమూర్తి జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఏఏఎన్ఎంఅండ్‌విబి ఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటుచేసి అనేకమంది విద్యార్థులకు కె టెక్నికల్ విద్యను అందించి వారి ఉపాధికి కారకులైన వ్యవస్థాపక అధ్యక్షులు అడుసుమిల్లి నారాయణమూర్తి 118 వ జయంతి కార్యక్రమం పాలి టెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది వద్యులైన స్త్రీ, పురుషులకు 87 వేల రూపాయల విలువగల వస్త్రములను, 57 మంది విద్యార్థులకు 71 వేల 250 రూపాయల విలువ గల ఉపకార వేతనాలను ప్రదానం చేశారు. ట్రస్టులు కొడాలి వెంకటకష్టారావు, వల్లభనేని సుబ్బారావు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో పైపులైన్ లీకేజీ

- రోజుల తరబడి వృథాగా పోతున్న మంచినీరు

ప్రజాశక్తి-వన్‌టౌన్: సితార సెంటర్ నుండి గొల్లపూడి బైపాస్ రోడ్డులోని ప్రధాన రహదారిపై చాలాకాలంగా పైపులైను పగిలిపోయి వృధాగా మంచినీరు పోతూనే వున్నా లీకేజీ నివారణకు నగరపాలక సంస్థ మంచినీటి విభాగం అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. సరికదా ప్రధాన రహదారి మధ్యలో పైపులైన్ లీకేజీ ప్రాంతం వద్ద "గో స్లో" తో కూడిన బారికేడ్‌ను అడ్డంగా పెట్టి చేతులు దులుపుకున్నారు. బైపాస్ రోడ్డులోని జ్యోతిర్మయి బైక్ మెకానికల్ వర్క్స్ ఎదురుగా చాలా రోజుల క్రితం పైపులైన్ లీకేజీ అయ్యింది. ఈ రోడ్డు గుండా నిత్యం వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. ముఖ్యంగా వన్‌టౌన్ నుంచి, అలాగే చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, కబేళా, సితార జంక్షన్ మీదుగా భవానీపురం, గొల్లపూడి, హైదరాబాద్ వెళ్ళే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇటు నుంచే ప్రయాణిస్తుంటాయి. దీంతో పైపులైన్ లీకేజీ అయి నీరు వృధాగా పోతున్న చోట గో స్లో అంటూ డివైడర్ అడ్డుగా పెట్టారు. రోడ్డుకు మధ్యలో పైపులైన్ లీకేజీ కావటంతో

వృథాగా పోతున్న మంచినీరు

వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. నీరు బయటకు వస్తుండటంతో ప్రమాదభరితంగా మారటంతో ద్విచక్ర వాహనాలు స్లిప్ అయి పడిపోతున్నామని వాహన దారులు వాపోతున్నారు. ప్రధాన రహదారిపై నెలల తరబడి పైపులైన్ లీకేజీ అయినా నివారించటానికి మరమ్మతులు చేయకుండా సంబంధిత నగరపాలక సంస్థ మంచినీటి విభాగం అధికారులు చోద్యం చూస్తుండటంపై పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పైపులైన్ లీకేజీని నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.

వాలీబాల్ నూతన కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: గుంటుపల్లి వ్యాగన్ వర్కుషాపు రైల్వే ఇనిస్టిట్యూట్ నందు స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మొదలైన సి.డబ్ల్యు.ఎం.కప్. మొదటి వాలీబాల్ టోర్నమెంట్ ను చీఫ్ వర్క్స్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రైల్వే వ్యాగన్ వర్కుషాపు ఎంప్లాయిస్ వాలీబాల్ నూతన కోర్టు ను ప్రారంభించి వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరిగింది .ఈ పోటీలలో తలపడుతున్న సుభాష్ చంద్రబోస్, ఛత్రపతిశివాజీ, భగత్ సింగ్ టీమ్ సభ్యులను అభినందించడం జరిగింది.అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన భగత్ సింగ్ టీం సభ్యులకు చీఫ్ వర్క్స్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతిని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చీఫ్ వర్క్స్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ యొక్క మైదానం ఏర్పాటు చేసేందుకు తమవంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గతంలో ఇదే క్రీడా మైదానం నుండి ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం జరిగిందని,అందులో అర్జున్ అవార్డ్ గ్రహీతలు కూడా ఉండడం, గర్వకారణం అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. శ్రీనివాస్ తో పాటు రిటైర్డ్ ఎంప్లాయ్ వాలీబాల్ వెంకటేశ్వరరావుగా గుర్తింపు పొందిన సూరిశెట్టి వెంకటేశ్వరరావు స్ఫూర్తి క్రీడాకారులకు స్ఫూర్తినిస్తూ భవిష్యత్తులో కూడా ఇలానే

క్రీడాకారులను ప్రోత్సహించి స్పోర్ట్స్ కోటాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యాగన్ వర్కుషాపు చీఫ్ వర్క్స్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, రిటైర్డ్ ఎంప్లాయ్ సూరిశెట్టి వెంకటేశ్వరరావు, వాలీబాల్ ఇంటర్నేషనల్ రిఫరీ ఎం డానియేల్, ఆర్గనైజర్ రాజ్ కుమార్, జోనల్ ట్రెజరర్ కొల్లి హేమంత్‌కుమార్, శేషగిరిరావు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: కేతవీరునిపాడు గ్రామంలో క్రీస్తు సువార్త సభలు ఆదివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బలంతు పరిశుద్ధరావు, ఎంపిపి ఆరిగెల సుందరమ్మ, పిడుగురాళ్ల బైబిల్ కాలేజి ప్రిన్సిపాల్ బి. జైపాల్, వైరా బైబిల్ కాలేజి ప్రిన్సిపాల్ పి. స్టీఫెన్ పాల్ పాల్గొన్నారు.

నరసింహారావుకు కళా మిత్ర పురస్కారం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దామెర్ల నరసింహారావును కళామిత్ర మండలి వారు కళామిత్ర 2023 పురస్కారాన్ని అందించారు. ఒంగోలులోని కళా మిత్రమండలి 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలువురికి జాతీయ రాష్ట్రస్థాయి కళా మిత్ర అవార్డులను సినీ గీత రచయిత భువన చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అవార్డు కమిటీ చైర్మన్ మరియు స్త్రీ వాద రచయిత్రి తేళ్ళ అరుణ అందించారు. తెలుగు సదస్సుల నిర్వహణ సాహిత్య అభివృద్ధికి విద్యార్థుల్లో తెలుగు భాషాభివృద్ధి పెంపొందించేందుకు కషి చేస్తున్న ందుకు ఈ అవార్డును అందజేసినట్లు తెలుగు ఉపాధ్యాయులు దా మెర్ల నరసింహారావు తెలియజేశారు. నూనె అంకమ్మరావు డాక్టర్ జి వి పూర్ణచంద్ కళా సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొని అభినందించారు.

ప్రజాశక్తి విలేకరి వెంకట్రావుకు మాతృవియోగం

ప్రజాశక్తి-వత్సవాయి: జగ్గయ్యపేట ప్రజాశక్తి విలేకరిగా పని చేస్తున్న జుజ్జువరపు వెంకటరావుకు మాతవియోగం కలిగింది. వెంకట్రావు తల్లి జుజ్జువరపు ఆలిసమ్మ (74) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ ఆదివారం రాత్రి మరణించారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె స్వగ్రహమైన రామచంద్రు నిపేటలో సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఆలిసమ్మ మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఆలిసమ్మ మృతికి ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాధన్ సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

56వ డివిజన్‌లో మహేష్ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంటింటికి రాబోయే జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 61వ రోజు సోమవారం 56వ డివిజన్ సమన్వయ కర్తలు దాసిన జగదీష్, నోచర్ల పవన్ కళ్యాణ్, షాహినా హుస్సేన్‌ల ఆధ్వర్యంలో ఆర్ఆర్ పేటలో జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి సలహాదారు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : దుర్గమ్మ దర్శనార్థం మాజీ డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి సోమవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

సతీష్ రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఓ రామారావు

పెండింగ్ వేతనాలు కోరుతూ దీక్ష

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం గురుకుల పాఠశాలలో సేవా సుప్రీమ్ కాంట్రాక్టు సంస్థలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, స్కావెంజర్స్, స్వీపర్సు కి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సమస్యలు, భద్రతా పరికరాలు అందించాలని, ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం జనవరిలో వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. కష్ణజిల్లాలోని గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సోమవారం మచిలీపట్నం గురుకుల పాఠశాల వద్ద గురుకుల పాఠశాల సెక్యూరిటీ గార్డ్స్ సంఘం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. సెక్యూరిటీ గార్డులు చేస్తున్న సమ్మెకు సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, సెక్యూరిటీ గార్డ్స్ సంఘం జిల్లా అధ్యక్షులు అవినాష్, మచిలీపట్నం యూనియన్ నాయకులు కే శ్రీనివాస్, సుబ్బయ్య, రవి పాల్గొన్నారు.

చర్చలు సఫలం : సమ్మెతో దిగొచ్చిన సేవా సుప్రీం కాంట్రాక్ట్ సంస్థ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సేవా సుప్రీం కాంట్రాక్ట్ సంస్థ కు సెక్యూరిటీ గార్డ్స్ సంఘం నాయకులు, సిఐటియు నాయకులు మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. సెక్యూరిటీ గార్డ్స్ కి ఇప్పుడు ఇస్తున్న వేతనం మీద జనవరి నుంచి 1500 పెంచే విధంగా, ప్రతి నెల 8వ తారీఖున వేతనం అందించే విధంగా,సంస్థ అంగీకరించింది. ఇప్పటికీ పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు ఈ నెలలో అందించే విధంగా సెక్యూరిటీ గార్డ్స్ కి ఈ ఎస్ ఐ,పి ఎఫ్ సమస్యలు డిసెంబర్ 2 తారీఖున పరిష్కరించే విధంగా, విధుల్లో ఉన్న వీరికి భద్రతా పరికరాలు అందించే విధంగా సేవా సుప్రీం కాంట్రాక్ట్ సంస్థ అంగీకరించినట్లు సిఐటియు నాయకులు తెలిపారు.

30న గవర్నర్ బందరుకు రాక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 30వ తేదీన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వెల్లడించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్లో సమావేశ హాలులో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఈ నెల 30 వ తేదీన మచిలీపట్నం మండలం మేకవానిపాలెం గ్రామంలో జరిగే గ్రామసభలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమాన్, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పిఎం ఆవాస యోజన, పిఎం విశ్వకర్మ, పీఎం పోషణ్ అభియాన్ వంటి 17 సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా, వారికి అందిన ఆర్థిక సహాయం తదితర వివరాలు మండలాల వారీగా సంబంధిత జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మూడావిసి రాజ్యలక్ష్మి, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, డీఈవో తహెరా సుల్తానా పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా చిత్రప్రదర్శన

ప్రజాశక్తి-కోడూరు : గత 20 సంవత్సరాలుగా అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అవనిగడ్డ నియోజకవర్గంలోని విద్యార్థులకు గత నాలుగు రోజులుగా కోడూరులోని శ్రీలక్ష్మి థియేటర్లో భగవంతు కేసరి మూవీ ఉచితముగా ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే సుమారు 5000 మందికి పైగా విద్యార్థులు, ఈ మూవీ చూసి సమాజం పట్ల నడిచే విధానం అవగాహన కల్పించుకుని పలు విషయాలు తెలుసుకున్నారని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధినేత పూతబోయిన అయ్యప్ప స్వామి అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం లోని మండలాల్లో విద్యార్థుల కొరకు, ఇప్పటివరకు 9 సందేశాత్మకమైన చిత్రాలను ప్రదర్శించామని ప్రస్తుతం 10వ చిత్రంగా ఆడపిల్లలకు ధైర్యం కల్పించి తమ కాళ్ళమీద తామే నిలబడే స్థాయిలో భగవంత్ కేసరి ప్రదర్శించామన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

'విద్యాలయ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల టాటా కన్సల్టెన్సీ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చూపించినట్లు విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. సోమవారం స్థానిక విద్యాలయ పాఠశాలలో వ్యాసరచనలు పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు సీనియర్ కేటగిరీలో మెట్ట కార్తీక్ గోల్డ్ మెడల్ , ఎం రిషితా రెడ్డి సిల్వర్ మెడల్ , హదస సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. జూనియర్ కేటగిరిలో మెట్టా లిఖిత గోల్డ్ మెడల్, మూడేళ్ల పూర్ణ శ్రీ పునీత్ సిల్వర్ మెడల్, అన్నం పార్థు సిల్వర్ మెడల్ సాధించడం గొప్ప విషయం అన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు టాటా కన్సల్టెన్సీ ప్రతినిధి పెరవల్లి పవన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగం ప్రాముఖ్యత, కల్పించిన హక్కులు, బాధ్యతల పట్ల విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని అడుసు మిల్లి గోపాల కష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల రాజ నీతి శాస్త్ర అధ్యాపకురాలు డి. సంధ్యారాణి అన్నారు. జూనియర్ కళశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ దినోత్సవం, రాజ్యాంగంపై అవగా హన సదస్సు లో సుధారాణి, లయన్ క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు. జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ జె. బుచ్చిరెడ్డి, అ ధ్యాపకులు నజీరుద్దీన్, కె. కిరణ్, లయన్ల క్లబ్ సభ్యుడు డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు అధ్యాపకులకు పిహెచ్‌డిలు ప్రదానం

అధ్యాపకులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ నలుగురు అధ్యాపకులకు పలు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల నుండి పి. హెచ్.డి. పట్టాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జె.ఎన్.టీ.యూ.కే.) నుండి అమరేంద్ర అల్లూరి, అన్నామలై యూనివర్సిటీ నుండి గానుగుల వీరేంద్ర, జవహర్ లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జె.ఎన్.టి.యు.ఏ.) నుండి శంబంగి అరుణ చైతన్య, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాయపూర్ నుండి గోగినేని వెంకట జగదీష్ లు పి. హెచ్.డి. పట్టాలు పొందినట్లు తెలిపారు. వీటితో ఇప్పటివరకు తమ కళాశాలకు 89 మంది అధ్యాపకులు వివిధ పరిశోధనలు చేసి పీ హెచ్ లు సాధించినట్లు తెలిపారు. కళాశాల యాజమాన్య సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, డైరెక్టర్ డాక్టర్ బి. కరుణ కుమార్ తదితరులు అధ్యాపకులకు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర' గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమములో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఆడుదాం ఆంధ్ర క్రీడల నిర్వహణ గోడ పత్రాన్ని, మస్కట్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చడానికి ప్రతిభావంతులైన క్రీడాకారులను కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా కార్యక్రమాన్ని వచ్చే డిసెంబర్ 15వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహిస్తాం దన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ అనే ఐదు క్రీడా విభాగాల్లో పోటీలు ఉంటా యని, 15 సంవత్సరాల పైబడిన పురుషులు, మహిళలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గల క్రీడా కారులు 1902 కి కాల్ చేయడం గానీ లేదా సమీ పంలోని సచివాల యంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గెలిచిన వారికి బహుమతులు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్దిరోజా, జడ్పీ సీఈవో వి జ్యోతిబసు, మూడావిసి రాజ్యలక్ష్మి, జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ముగిసిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు తెలిపారు. వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ఐపిఎ, గుడ్లవల్లేరు శాఖ వారి ఆధ్వర్యంలో 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను నవంబర్ 20వ తేదీన ప్రారంభించగా సోమవారం తో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమవరం విష్ణు కళాశాల ప్రొఫెసర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ నటరాజన్ పాల్గొని ఫైటో నో మల్ టెక్నాలజీ అనే అంశం పై మాట్లాడుతూ ఫార్మసీ విద్య ఒక కోర్స్ మాత్రమే కాదని అది సేవా దక్పథంతో కూడిన ప్రజల పట్ల ఒక బాధ్యతాయుతమైన కర్తవ్యం నిర్వహణ ఉన్న విద్యాయని వర్ణించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వకత్వ, స్లోగన్ రైటింగ్, షార్ట్ వీడియోస్, క్రాఫ్ట్ అండ్ పెయింటింగ్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపిఎ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ కే అమీనాభీ, అధ్యాపకులు డాక్టర్ పి రవీష, డాక్టర్ టి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని తేలప్రోలు రైతు భరోసా కేంద్రంలో 2023 24 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయి కొనుగోలు నిర్వహిస్తామని పిఎసిఎస్ అధ్యక్షులు తియ్యగూర రామిరెడ్డి అన్నారు. సోమవారం తేలప్రోలు రైతు భరోసా కేంద్రంలో రైతులకు ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు పడుతున్న ఇబ్బందిని దష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ కు ముందుగానే ధాన్యం నిలువ చేసుకునేందుకు వీలుగా గోని సంచులు రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజులలోపు వారి ఖాతాలో డబ్బులు నేరుగా జమ చేస్తామన్నారు. తేలప్రోలు గ్రామ సర్పంచ్ లాం దిబోరా, వైసిపి గ్రామ కన్వీనర్ విం త శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సర్పంచ్ బాబురావు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి గ్రామ పంచాయతీ దివంగత సర్పంచ్ పులపాక బాబు రావు కుటుంబాన్ని సోమ వారం ఎమ్మెల్యే వల్లభ నేని వంశీ మోహన్ పరా మర్శించారు. సర్పంచ్ చనిపోయిన రోజున తాను అందుబాటులో లేకపోవడంతో రాలేకపోయానని, తాను బాబాయ్ అని పిలిచే బాబురావు అకాలమరణం ఎంతో బాధ కలిగించిందని అన్నారు. ఆ కుటుంబానికి సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య,జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌసాని, పార్టీ నాయకులు పామర్తి మాధవరావు, పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో అభివద్ధి పనులు చేస్తున్నట్లు చల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతారామారావు (ఫణి) తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం సచివాలయం నిధులతో చల్లపల్లిలో జరుగుతున్న అభివద్ధి పనులను వైసిపి నాయకులు సోమవారం పరిశీలించారు. చల్లపల్లిలో గౌడ బజారులో పీఏసీఎస్ కార్యాలయం పక్క నుంచి గోడౌను మీదుగా ఉన్న అంతర్గత రహదారిని సిమెంటు రోడ్డుగా అభివద్ధి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.ఐదు లక్షలతో 77 మీటర్లు పొడవు, మూడు మీటర్లు వెడల్పున నూతన సిసి రోడ్డు నిర్మించారు. నూతన సిసి రోడ్డును చైర్మన్ పాగోలు ఫణి, పీఏసీఎస్ సీఈవో తోట కష్ణారావు, వైసిపి నాయకులు పిన్నిగంటి రాఘవరావు (రవి) సోమవారం పరిశీలించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం
28 నవంబర్ 2023

మహాధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు నేత నరసింగరావు

మహాధర్నాకు హాజరైన కార్మిక, కర్షకులు

ఎంఎల్‌సి లక్ష్మణరావు

దడాల సుబ్బారావు

వి.ఉమామహేశ్వరరావు

ఓబులేసు

కె.సుబ్బరావమ్మ

ఎం.హరిబాబు

సిహెచ్.బాబూరావు

కె.ఉమామహేశ్వరరావు

కె.ధనలక్ష్మి

వి.కృష్ణయ్య


కేశవరావు

కార్మిక, కర్షక మహాధర్నా

గ్రాండ్ సక్సెస్

- రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనం
- అత్యధిక సంఖ్యలో మహిళలు
- విశేషంగా ఆకట్టుకున్న కళారూపాలు
- విరివిగా అమ్ముడుపోయిన అభ్యుదయ సాహిత్యం
- ప్రజాశక్తి ప్రత్యేక సంచికకు విశేష ఆదరణ

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎపి కార్మిక సంఘాల ఐక్య వేదిక, ఎపి సంయుక్త కిసాన్‌మోర్చా సంయుక్త ఆధ్వర్యాన సోమవారం నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో చేపట్టిన 48 గంటల మహాధర్నాకు వేలాది మంది తరలివచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కార్మికులు, కర్షకులతో గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. "రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో బిజెపిని గద్దె దించుదాం..దేశాన్ని కాపాడుకుందా" అనే నినాదంతో చేపట్టిన మహాధర్నాను ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రారంభించారు. "జై కార్మికా...జై జై కర్షకా, కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలి' అని నేతలు చేసిన నినాదాలను అనుకరించిన వేలాది మంది కార్మికులు, కర్షకులు చేసిన నినాదాలతో ప్రాంగణం మారుమోగింది. నేతల ప్రసంగాలు, మధ్యమధ్యలో ప్రజాకళాకారుల ప్రదర్శనలు, కవితా పఠనాల మధ్య అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో తొలిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు మహాధర్నా సాగింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా కలిసి నిర్వహిస్తున్న ఈ మహాధర్నాతో కొత్త చరిత్ర ప్రారంభమైందని ధర్నాకు వచ్చిన కార్మికులు, కర్షకులు వ్యాఖ్యానించారు. కార్మిక, కర్షక సంఘాల మధ్య గతంలో ఇటువంటి ఐక్యత చూడలేదని, ఈ కలయిక కార్మిక, కర్షకులకే కాకుండా అన్ని తరగతుల ప్రజల పోరాటాలకు స్ఫూర్తిగా నిలుస్తుందనే చర్చించుకోవడం కనిపించింది. ఇటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి ఆయా సంఘాలకు చెందిన వేలాది మంది కార్మికులు, కర్షకులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వస్తూనే ఉన్నారు. సుదూర జిల్లాలకు చెందిన కొందరు ఆదివారం రాత్రికే ధర్నా వేదిక వద్దకు చేరుకోవడం గమనార్హం. విచ్చేసిన వారిలో అత్యధిక మంది మహిళలున్నారు. ప్రజాకంటక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వేదిక సాక్షిగా కార్మికులు, కర్షకులు ప్రతినబూనారు. సుమారు 50 సంఘాలకుపైగా మహాధర్నాలో పాల్గొన్నాయని నిర్వాహకులు వివరించారు.

ఆలోచింపచేసిన వ్యంగ్య కళారూపం

ఎపి అరుణోదయ సంస్థ వారు ధర్నా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన కళారూపం అందరినీ విశేషంగా ఆలోచింప చేసింది. నేడు మోడీ పాలనలో ధరలు, రైతుల ఆత్మహత్యలు, కరువు, వరదలు, వ్యవసాయ వ్యతిరేక చట్టాలు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రుణాలు రద్దు, రైతు వ్యతిరేక చట్టాలు, కానరాని రుణమాఫీ, విద్యుత్, ఎల్ఐసి, టెలికం, రైల్వేలు, పోర్టులు వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విక్రయిస్తున్న తీరు, అదానికి ప్రధాని మోదీ దేశ సందప దోచి పెడుతున్న తీరు తదితర అంశాలను కళ్లకు కట్టినట్లుగా ఈ వ్యంగ్య కళారూపం ద్వారా ప్రదర్శించారు. ధర్నాకు విచ్చేసిన ప్రతి ఒక్కరినీ ఈ కళారూపం ఆకట్టుకొని ఆలోచింప చేసింది. ఈ సెట్టింగ్ వద్ద ధర్నాకు హాజరైన అనేక మంది సెల్ఫీలు దిగి సందడి చేశారు.

వివిధ బుక్ స్టాల్స్ ఏర్పాటు

వివిధ సంస్థలకు చెందిన బుక్ స్టాల్స్‌లో అభ్యుదయ సాహిత్యాన్ని విరివిగా విక్రంచారు. ప్రజాశక్తి, మైత్రిబుక్‌హౌస్, విరసం తదితర బుక్‌స్టాల్స్‌లో అభ్యుదయ సాహిత్యం ఎక్కువగా విక్రయాలు జరిగాయి. వెయ్యి రోజులకుపైగా సాగుతున్న విశాఖ స్టీల్ ఉద్యమం ప్రాధాన్యత, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి మైనింగ్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యాన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక

మహాధర్నా మొదటి రోజు ప్రాధాన్యత, వేలాదిగా హాజరైన కార్మికులు, కర్షకులు చిత్రాలు, నేతల ప్రసంగాలు, కళారూపాలు, వేదికపై ఉన్న నేతల ఫొటోలతో మహాధర్నా వార్తలతో ప్రజాశక్తి వారు "జై కార్మిక...జై కర్షకా"తో తీసుకువచ్చిన ప్రత్యేక సంచికకు విశేషంగా ఆదరణ లభించింది. హాట్ కేకుల్లా వందలాది కాపీలు అమ్ముడుపోయాయి.

గ్రౌండ్ చుట్టూతా బ్యానర్లు

ఆయా కార్మిక, కర్షక సంఘాలకు సంబంధించిన బ్యానర్లు, ధరలు, రైతు సమస్యలు, సాగునీటి రంగం తదితర అంశాలను తెలుపుతూ ముద్రించిన బ్యానర్లను గ్రౌండ్ చుట్టూతా ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన కార్మికులు, కర్షకులు తమ తమ బ్యానర్లు చేబూని నినాదాలు చేస్తూ గ్రౌండ్‌లోకి చేరుకున్నారు. ఎంతో క్రమ శిక్షణగా తొలి రోజు మహాధర్నా ముగిసింది.

కిక్కిరిసిన జింఖానా గ్రౌండ్

- భారీగా తరలివచ్చిన కార్మికులు, కర్షకులు
- ఉత్సాహం నింపిన కళాప్రదర్శనలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ జింఖానా మైదానం కార్మిక, కర్షకులతో కిక్కిరిసి పోయింది. వేలాది మంది కార్మికులు, కర్షకులు మహాధర్నాకు తరలి రావడంతో గ్రౌండ్ మొత్తం నిండిపోయింది. కుర్చీలు చాలక కింద కూర్చునేందుకు కూడా వెనుకాడ లేదు. ఆద్యంతం నాయకుల ప్రసంగాలు ఆసక్తిగా వినేందుకు ఉత్సాహం చూపారు. కళా బృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కార్మిక, కర్షక డిమాండ్ల సాధనకు సోమవారం విజయవాడ జింఖానా మైదానంలో మహాధార్నా నిర్వహించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వేలాది మంది ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. అంచనాలకు మించి తరలి రావడంతో తొలుత వెంటనే నిర్వాహకులు అదనంగా కుర్చీలు, శామియానాలు వేసి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

ఎల్ఇడి స్క్రీన్ల ఏర్పాటు

మైదానం చివరలో కూర్చున్న వారికి కూడా వేదికపై ఆసీనులైన నేతల ప్రసంగాలను, కళారూపాలను వీక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరిలో ఉత్సాహం నింపేందుకు వేదిక పక్కన ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

నిలువెత్తు డిమాండ్ల ఫ్లెక్సీలు

మహాధర్నా స్థలి వద్ద దాదాపు 15 డిమాండ్లతో కూడిన ఫ్లెక్సీలను ఇరువైపులా ఏర్పాటు చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలి, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర ప్రధాన డిమాండ్లు వాటిపై ఉన్నాయి.

కార్మికుల పోరాటాల చిత్రమాలిక

హక్కుల సాధనకు, చట్టాల పరిరక్షణకు, డిమాండ్ల పరిష్కారానికి గతంలో కార్మిక, కర్షక సంఘాలు సాగించిన పోరాటాలు, సాధించిన విజయాల చిత్ర మాలికతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

గ్రౌండ్ చుట్టూతా బ్యానర్లు

ధర్నా జరుగుతున్న మైదానం చుట్టూ ఏఐకెఎం, సిఐటియు, ఏఐటియుసి వాటి అనుబంధ సంఘాల బ్యానర్లను కట్టారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులతోపాటు ప్రజలను, చూపరులను ఇవి ఆకట్టుకున్నాయి.

విశాఖ ఉక్కు పోరాటాల ప్రదర్శన

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం గతంలో చేపట్టిన పోరాటాల ఫోటోలు, వార్తా క్లిప్పింగ్‌ల ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనిలో ప్రదర్శించిన 50 ఏళ్ల విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమం కొన్ని జ్ఞాపకాల ఫొటోలు ఆకట్టుకున్నాయి. నాటి ఉద్యమ స్ఫూర్తిని కళ్లకు కట్టాయి. విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు గత 1019 రోజులుగా సాగిస్తున్న పోరాట చిత్ర మాలిక ప్రదర్శన స్ఫూర్తినిచ్చేదిగా ఉంది.

ఆకట్టుకున్న కళారూపాలు

మహాధర్నాలో కళా బృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్మిక లోకానికి మరింత స్ఫూర్తిని కలిగించే విధంగా వీటిని ప్రదర్శించారు. అధిక ధరలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రూపొందించిన పాటలు, స్కిట్‌లు, కోలాటాలు, నృత్యాలు ఆలోచింప చేసే విధంగానూ, ఉత్సాహాన్ని రెట్టింపు చేసేవిగానూ ఉన్నాయి.

భోజన ఏర్పాట్లు

కార్యక్రమానికి హాజరైన కార్మికులు, కర్షకులు తాగు నీరు, భోజనం కోసం ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు చేపట్టారు. వేలాది మందికి భోజన ఏర్పాట్లు చేశారు. వేలాది వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన సిఐటియు, ఏఐటియుసి కమిటీల నేతలు, కార్యకర్తలు వాలంటీర్లుగా ఏర్పడి మహాధర్నాకు వచ్చిన వారికి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై బ్యానర్లు ఏర్పాట్లు

ప్రజాశక్తి బుక్‌స్టాల్

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.84/2016 in O.S.No.403/2014

Between:
STBL Projects Ltd.,Vijayawada
Rep. by its Managing Director Guttikonda Veerabhadra Rao @ Balaji ...D.Hr
And
Naidu Satyanarayana (died) and others ...J.Drs

To
R-3: Naidu Raja Rajeswari
W/o. Late. Naidu Satyanarayana, Hindu, aged about years 57 years, Properties, R/o.54-20-1/4a, B-Block, Potluru Residency-5, Road no.2, Ratnanagar, CTO Colony, Vijayawada-07, Krishna District.
R-4: Naidu Naga Malleswari
D/o. Late. Naidu Satyanarayana, Hindu, aged about years 37 years, Business, R/o.54-20-1/4a, B-Block, Potluru Residency-5, Road no.2, Ratnanagar, CTO Colony, Vijayawada-07, Krishna District.
R-5: Lalkota Vijaya Lakshmi, W/o Kamal Hindu, aged about years 36 years, Business, R/o.54-20-1/4a, B-Block, Potluru Residency-5, Road no.2, Ratnanagar, CTO Colony, Vijayawada-07, Krishna District.

Please take notice that the above named D.Hr., got filed the above numbered Execution Petition against you and others for Sale of the E.P.Schedule Property and the same stands posted to 22-01-2024 for your appearance. Therefore, you hereby directed by this notice to appear before this Court on the above said date at 10-30 a.m., in person or through your advocate to answer the said suit. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/-
GOLI NARASIMHA RAO,
GOLI RAMA DEVI,
ADVOCATES,
D.No.32-13/1-3,
Anjaiah Street,
Near Sivalayam,
Mogalrajpuram,
Vijayawada-10

IN THE COURT OF THE MACT-CUM HON'BLE II – ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: RANGA REDDY
MVOP. No. 53 OF 2023

Between:
Vuyala Veeramma & Others ...PETITIONER
AND
Khumbham Govind & others ... RESPONDENTS

1. Khumbham Govindu S/o Khumbham Sambaiah,Aged Major, Occ: Driver of crime vehicle,R/o, D. No. 30-602-33, Mustha Khan Pet, Machilipatanma, Krishna District. A.P. State, Pincode. 521001
2. Pallgopu Kanya Kumari W/o P. Dhana Koti, Aged Major, Occ: Owner of crime vehicle, R/o, H. No. 2-64, Kudappa Reddy Gudem,Visannapeta, Krishna District,A.P. State, Pin code. 521 215

... Respondent No1 & 2

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1) for compensation for Rs.10,00,000/- and the same is posted for your appearance on 01-12-2023. You are advised to appear on 01-12-2023at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Ex-party.

(BY THE ORDER OF THE COURT)
J. THIRUPATHI REDDY
Advocate
H.NO 1-9-260, Opp. Govt. Primary School, Kushaiguda Bus stop, Hyderabad-62.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.76/2022 in A.O.P.No.1871/2019

Between:
M/s Shriram Transport Finance Company Ltd., Rep.by its Branch Collection Manager & Power of attorney holder S.CHANDRASEKHAR
...Decree Holder/Petitioner
And
1.Sambasiva Rao K
2.Srihari Rao P
...Judgment Debtors/Respondents

To
Judgment Debtor No.1
Sambasiva Rao K, S/o Narayana, Aged about 55 Years, Self Employee, R/o.D.No.9-93, Flat No.401, N.T.R.Colony, Ideal Residency, Vijayawada-520008.

NOTICE

Please take Notice that the above named Petitioner/D.Hr herein filed the above Case against you in the above named Court and the Hon□ble Court posted the above said matter to Dt:11-12-2023 for your appearance at about 10-30 am in the above said Court either in person or through your Advocate failing which the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Adjournment Date:11-12-2023

SK Abdul Azeem,
Advocate for Petitioner/D.Hr,
Vijayawada. Cell : 9392100578

IN THE HONOURABLE COURT OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KOTTA ROAD, VARAM SUPER MARKET UPSTAIR, SRIKAKULAM-532001 ARBITRATION/DISTPUTE CLAIM PETITION NO: 61/2023

Between:
Kapil Chits (Kosta) Private Limited, Represented by its Asst.Manager, Srikakulam Branch, Srikakulam district.
... Disputant
And
Bora Sowjanya and others
... Opponents

Opponent:3
Ravada Sita ramulu, S/o Ramappadu, Hindu, Aged 44 Years, Resident at, J.E -366, Security colony, Ibrahimpatnam, Krishna Dist.

Please take Notice That The above named disputant Filed the above Arbitration Claim Petition against you, and the matter coming for your appearance and stands posted to **15-12-2023** on the day your personally or through advocate attend before the honorable deputy registrar of chits at Srikakulam at about **10.30** AM filing which the instructions court decided under the court of Law

Sri. D. RAMA RAO,
Smt. M.Sridevi
Advocates,
Srikakulam.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
O. S. No. 120/2023

బిట్వీన్ :
కెనరా బ్యాంకు, నందిగామ బ్రాంచి తరపున బ్రాంచి మేనేజర్ ... వాది
మరియు
బోడా ప్రశాంత్ వగైరా... ప్రతివాదులు

To 1వ ప్రతివాది: బోడా ప్రశాంత్, తండ్రి శ్రీనివాసరావు, D.No.13-125, యాదవ బజార్, నందిగామ పట్టణం, మండలం, ఎన్టీఆర్ జిల్లా.

పై దావా లోని వాది-బ్యాంకు వారు ప్రతివాదుల నుండి దావా మ్నొత్తం రూ. 5,21,533-20లు రాబట్టుకొనుటకు గాను దాఖలు చేయగా 1వ ప్రతివాది హాజరు నిమిత్తం ది. 18.12.2023వ తేదీకి వాయిదా కలదు. కనుక 1వ ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలున్న యెడల సదరు తేదీన ఉదయం గం. 10.30.ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హజరై తెలుపు కొనవచ్చును. లేని యెడల పరోక్ష మందు తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతిన//

కె.వి.సుబ్బారావు,
వాది తరపు న్యాయవాది, నందిగామ,
ఎన్టీఆర్ జిల్లా, సెల్ నెం. 9440014934.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు: గుడివాడ
ఓ.యస్.నెం.395/2021

బిట్వీన్:
మామిళ్ళపల్లి వీర నారాయణరెడ్డి ...వాది
మరియు
మీర్జా జావెద్ హుస్సెన్ మరియు
రాయవరపు నరసింహరాజు ...ప్రతివాదులు

పై ప్రతివాదులలో 2వ ప్రతివాది అయిన రాయవరపు నరసింహరాజు తండ్రి భాస్కరరావు, యమ్.పి.పి ఎలిమెంటరీ స్కూల్, ముతరాసుపాలెం, పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా వారి హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ది.04-12-2023వ తేదిన వాయిదా వేసినారు. యిందులో 2వ ప్రతివాది స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారా గాని ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలయునని లేనిచో మీ పరోక్షంలో మీకు వ్యతిరేకముగా దావా విచారణ చేయబడునని తెలియపర్చటమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రకటన జారీ చేయడమైనది

ఇట్లు
దగాని సత్యనారాయణ,
న్యాయవాది, గుడివాడ,
సెల్ నెం.**9441071930**

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.75/2022 in A.O.P.No.1870/2019

Between:
M/s Shriram Transport Finance Company Ltd., Rep.by its Branch Collection Manager & Power of attorney holder S.CHANDRASEKHAR
...Decree Holder/Petitioner
And
1.Sambasiva Rao K
2.Srihari Rao P
...Judgment Debtors/Respondents

To
Judgment Debtor No.1
Sambasiva Rao K, S/o Narayana, Aged about 55 Years, Self Employee, R/o.D.No.9-93, Flat No.401, N.T.R.Colony, Ideal Residency, Vijayawada-520008.

NOTICE

Please take Notice that the above named Petitioner/D.Hr herein filed the above Case against you in the above named Court and the Hon□ble Court posted the above said matter to Dt:06-12-2023 for your appearance at about 10-30 am in the above said Court either in person or through your Advocate failing which the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Adjournment Date:06-12-2023

SK Abdul Azeem,
Advocate for Petitioner/D.Hr,
Vijayawada. Cell : 9392100578

KONDAPALLI MUNICIPALITY

KONDAPALLI

Tender Notice No.1488/2023-E1 **Dt.28-11-2023**

e-Procurement Tender Notice

1.	No. of Works	4 No.
2.	Total Value of Works	Rs.10,80,864-00
3.	Bid Document Download Starting Date	28-11-2023 at 11:00 AM
4.	Bid Document Download End Date	04-12-2023, 12-12-2023 at 03:00 PM
5.	Last Date & Time for receipt of bids	04-12-2023, 12-12-2023 at 03:30 PM
6.	Bid Opening Date	04-12-2023, 12-12-2023 at 03:31 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY, KONDAPALLI.

దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మ దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం గిరి ప్రదక్షిణ నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణలు, దుర్గమ్మ నామ స్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్ ప్రారంభం) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లుకు ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తంగా పూజలు నిర్విహించి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింకా శ్రీనివాసులు, బచ్చు మాధవీ కష్ణ, కార్యనిర్వాహక ఇంజినీర్ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వాహనాధికారి పి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా సాగింది. డప్పులు, బేతాళ నత్యాలు తదితర సాంస్కతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకుంది.

'ఆడుదాం ఆంధ్రా' ద్వారా క్రీడాప్రతిభకు అవకాశాలు : జెసి సంపత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేంకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు విజయవంతానికి కషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అధికారులను కోరారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ హాల్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు 1902 నంబర్‌కు కాల్‌చేసి లేదా తమ సమీపంలోని సచివాలయయిుం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కొడాలి అనురాధ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. ఉషారాణి, క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్, డ్వామా పీడీ జె.సునీత, ఐసిడీఎస్ పీడీ జి.ఉమాదేవి, ఉద్యాన అధికారి బాలాజీకుమార్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ జె.సుమన్, గిరిజన సంక్షేమ అధికారి రుక్మాంగదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ప్రపంచ బ్యాంకు బృందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మనబడి నాడు -నేడు అభివద్ధి పనులను ప్రత్యక్షంగా వీక్షించేందుకు విజయవాడలోని ఏపీజే అబ్దుల్ కలాం ఉర్దూ మున్సిపల్ హైస్కూల్ అరండడల్ పేట, కష్ణలంకలోని వంగవీటి మోహనరంగా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సోమవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బందం సందర్శించింది. సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు నేతత్వంలో జరిగిన ఈ సందర్శనలో పి.కార్తీక్ (ప్రపంచ బ్యాంకు స్కూల్ ఎడ్యుకేషన్ స్పెషలిస్ట్, టీం టాస్క్ లీడర్), డాక్టర్ హర్ష అత్రుపానె (లీడ్ ఎకానమిస్ట్, వరల్డ్ బ్యాంక్), క్రిస్టల్లె అలెగ్జాండ్రా అహున్విన్ కౌమే (ఎకానమిస్ట్) ట్రాసీ విలిచౌస్కీ (ఎనలిస్ట్), కన్సల్టెంట్లు సురభి భాటియా, సిద్దార్థ్ సచ్ దేవ్, ప్రియాంక సాహూ, కునాల్ దత్ పాల్గొన్నారు.

తొలుత ఏపీజే అబ్దుల్ కలాం ఉర్దూ మున్సిపల్ స్కూల్ సందర్శించి నాడు నేడు పనుల్లో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల భాగస్వామ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పలు ప్రశ్నలకు రెండు పాఠశాలల తల్లిదండ్రుల కమిటీలు ఇచ్చిన సమాధానాలకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బందం సంతప్తి వ్యక్తం చేసింది. ప్రతినిధులకు ఎన్‌సిసి విద్యార్థులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఈ బందం సెక్రటరియేట్‌లో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌ను కలిసింది. ఈ కార్యక్రమంలో మన బడి నాడు నేడు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కాలేబ్, ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి సివి రేణుక, ఎపిఇడబ్ల్యుఐడిసి చీఫ్ ఇంజనీర్ గోపీచంద్, విఎంసి ఎస్ఇ రాంమోహన్ రావు, ఉపవిద్యాశాఖాధికారి కె.విఎన్.కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో పాలన

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న అసలైన గ్రామ స్వరాజ్యం స్థాపనకు కషిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అంబేద్కర్‌కు అత్యున్నత గౌరవం కల్పిస్తూ నగరం నడిబొడ్డున విశాలమైన స్థలంలో అంబేద్కర్ విగ్రహం రూపుదిద్దుకుందన్నారు. ఆ మహనీయుని జీవితంలోని ప్రధాన ఘట్టాలను నేటితరం తెలుసుకొని, భావితరాలకు అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్మారక మ్యూజియం, స్మారక హాల్, గ్రంథాలయం వంటివాటితో అత్యంత ఉన్నతంగా తయారవుతోందన్నారు. త్వరలోనే విగ్రహావిష్కరణ వేడుక ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక సమతుల్యత, విప్లవాల ఆశయాల స్ఫూర్తితో 70 ఎకరాల విశాల ప్రాంతంలో రూ.400 కోట్లతో ఆయన విగ్రహం, స్మృతివనం చారిత్రాత్మకంగా రూపుదిద్దుకుంటున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, కమిషనర్ ప్రత్యేక చొరవ, కషితో ప్రాంగణం ఉన్నతంగా రూపుదిద్దుకుంటున్నట్లు మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. మంత్రుల వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీవీ విజయభారతి, ఎస్‌సీ కమిషన్ సభ్యులు కాళే పుల్లారావు, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ కోఆర్డినేటర్ కేవీ రమణరావు, మాదిగ పోరాట పరిరక్షణ సమితి ప్రతినిధి మేదర సురేష్, కేసీపీ ప్రాజెక్టు సీఎండీ కె.అనిల్ కుమార్, డైరెక్టర్ వాసుదేవరావు, చీఫ్ ఇంజనీర్ నరసింహరావు, ప్రాజెక్టు మేనేజర్లు కె.కష్ణమోహన్, జావీద్ తదితరులు ఉన్నారు.

కిటకిటలాడిన బీచ్‌లు

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మచిలీపట్నం మంగినపూడి బీచ్ ఆదివారం, సోమవారం వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేతత్వంలో జిల్లా అధికార యంత్రాంగం పలు ఏర్పాట్లను పకడ్బందీగా చేసారు. మంగినపూడి బీచ్ కు సుమారు లక్ష కు పైగా స్నానాలాచరించారు.డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ , మచిలీపట్నం మండల ప్రత్యేకాధికారి జి వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కంట్రోల్ విభాగం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మంగినపూడి బీచ్కు వచ్చే భక్తులను, పర్యాటకులను మైకు ద్వారా అప్రమత్తం చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వచ్చిన భక్తులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం, మచిలీపట్నం బచ్చుంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, వేమవరంలోని కొండాలమ్మ దేవాలయం నుండి భక్తులకు పులిహోర అన్న ప్రసాదం వితరణ చేశారు. బీచ్ వద్ద సముద్ర స్నానానికి వెళ్ళిన భక్తులు పొరపాటున ప్రమాదానికి గురైతే వారిని వెంటనే ఆదుకునేందుకు గజ ఈతగాళ్లను,పడవలను జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంచింది. ఇంచార్జి ఎంపీడీఓ బాలకష్ణారావు, కార్యదర్శులు నరసింహారావు,రాంబాబు మండల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సాగర తీరానికి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5 గంటల నుండి సుదూర ప్రాంతాలను వచ్చిన భక్తులతో సాగర తీరం ప్రాంతం అంతా కూడా భక్తులతో కిటికీలాడింది. సూర్యోదయంతో సముద్ర స్నానాలను భక్తులు ఆచరించారు. సముద్రతీరం అంతా కూడా భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పుణ్య స్నానాలను ఆచరించిన అనంతరం సముద్రం దగ్గర కార్తీకదీప లను వెలిగించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలను కూడా పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలకు భక్తులు తరలివచ్చారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ పర్యవేక్షణలో అవనిగడ్డ సిఐ ఎల్ రమేష్ ఆధ్వర్యంలో 100 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సముద్ర తీరంలో పోలీసులు తిరుగుతూ భక్తులకు సూచనలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు. కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక ఎస్సైలు వి రాజేంద్రప్రసాద్, రమేష్ బాబు, సుబ్రహ్మణ్యం తో పాటు పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సముద్రంలో గజ ఈతగాళ్లను పెట్టారు. తాసిల్దార్ ఎస్కే లతీఫ్ పాషా ఎంపీడీవో ఆర్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, మత్స్య శాఖ అధికారి వానపల్లి సత్యనారాయణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మంగినపూడి బీచ్‌లో...

హంసలదీవి బీచ్‌లో...

డాక్టర్ కెకెఆర్ గౌతమ్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాస్కెట్బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలలో గుడివాడ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థి కే కీర్తన చత్రియ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ జూబ్లీ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్స్ సత్యారాం, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రినాలు తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థి కీర్తన చత్రియ ద్వితీయ స్థానంలో నిలిచి విజయం సాధించడం అభినందనీయమన్నారు. కోచ్ మడక సత్య అన్వేషను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి రఘురాజుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: జయహెూ జగనన్న పేరుతో రాబోయే సాధారణ ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగనన్నే ఎన్నికవ్వాలని ఆకాంక్షిస్తూ తిరుమలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న పాదయాత్ర బాపులపాడు మండలం వీరవల్లి చేరుకుంది.ప్రధాన కూడలి వద్ద ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ నేతత్వంలో పాదయాత్రకు సాదర స్వాగతం పలికారు.తన స్వగ్రామమైన విజయనగరం జిల్లా బొడ్డవర నుంచి తిరుమల పుణ్యక్షేత్రానికి రఘురాజు చేపట్టిన పాదయాత్ర 20వ రోజూ కొనసాగింది. వీరవల్లి గ్రామంలోఎంపీపీ నగేష్, జెడ్పిటిసి గంగ భవాని, పార్టీ శ్రేణులు గణ స్వాగతం పలికి హారతులు ఇచ్చి దుశ్శాలువాలతో రఘురాజు దంపతులను సత్కరించారు. ఎంపీపీ వైనగేష్, జెడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, కోడే బోయిన బాబి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గాడెల్లి డేవిడ్ సామ్యూల్ అధ్యక్షతన సోమవారం మొదటి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు రైతుబంధు కార్డు ద్వారా ధాన్యం గోడంలలో నిల్వ చేసుకొనుటకు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, మార్కెట్ కమిటీ ఆదాయము మెరుగుపరుచుట, అదనంగా చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేయుట, మొదలగు అంశాలు చర్చించారు. వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు ఈ పాల్గొని పలు సూచనలు చేశారు.

కాలువల్లో పూడికతీత

ప్రజాశక్తి-గన్నవరం : బుద్ధవరం పంచాయతీ పరిధిలోని దావాజీగూడెం, బుద్ధవరం, రాజీవ్ కాలనీ పామర్తి నగర్ ఏరియాలలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ బడుగు బాలమ్మ తెలిపారు. మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న దష్ట్యా ఆ సమస్య పరిష్కారం కోసం ప్రోక్లెయిన్‌తో కాలువలన్నీ పూడికలు తీస్తున్నామని చెప్పారు. మురుగు నీరు పోయేందుకు వీలుగా రోడ్ల కింద తూములు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని వివరించారు.

కంకిపాడులో ‘

‘బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ’

పజాశక్తి-కంకిపాడు : కంకిపాడులోని 173వ బూత్‌లో తుమ్మలపల్లి హరికష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యురిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్ కొండా నాగేశ్వరరావు, పత్తి తిరుపతిరావు, గోగినేని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న దృశ్యం

జింకపాలెం మత్స్యకారులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎదురుమొండి గ్రామ పంచాయతీ శివారు జింకపాలెం నాచుగుంట గ్రామాల మధ్య ఏర్పడిన చేపల వేట వివాదాన్ని పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లక్నో నాగాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాగాయలంక మండల పరిధిలోని జింకపాలెం గ్రామ మత్స్యకారు లు వత్తిపరమైన సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ గత రెండు రోజులుగా చేస్తున్న నిరసన దీక్షకు నాగాంజనేయులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జింకపాలెం మత్స్యకారుల ఉపాధికి విఘాతం కలిగించే విధంగా నాచు గుంట మత్స్యకారులు చేస్తున్న సంప్రదాయేతర పీతల వేట ను తక్షణం నిలుపుదల చేయాలన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిని తాతారావు, ఎదురుమొండి గ్రామ కమిటీ పెద్ద సైతం దినేష్, జింకపాలెం గ్రామ పెద్దలు విశ్వనాథపల్లి వసంతరావు పాల్గొన్నారు

ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : భారతదేశంలోని ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి టి. అనూహ్యా పేర్కొన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెం, వేములపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ నాగమల్లేశ్వరి, ఈవోపిఆర్డి గుత్తికొండ కిషోర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని బర్రె చివర గ్రామంలో కార్తిక మాసం సోమ వారం పర్వదినం సందర్భంగా శీతాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని రామాలయం వద్ద శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ పాఠశాల శ్యాంకిషోర్ నాయుడు 50 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేమాల శ్రీనివాసరావు, తమ్మ రాఘవయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ చేస్తున్న శ్యాంకిషోర్ నాయుడు

రాయపూడికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావును సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలుపూడి పాపారావు పరామర్శించారు. సోమవారం రాయపూడి ఇంటికి వెళ్లిన ఆయన పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోషణకు హరగోపాల్, మట్టి సుబ్రహ్మణ్యం తదితరులు వేణును పరామర్శించిన వారిలో ఉన్నారు.

రాయపూడిని పరామర్శిస్తున్న పాపారావు, జనసేన నాయకులు

సమస్యల పరిష్కారమే ‘స్పందన’ లక్ష్యం : ఎస్‌పి

సమస్య వింటున్న ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమస్య ఏదైనా చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృష్ణా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని జిల్లా ఎస్పీ పి.జాషువా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించడానికి కష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని, చిత్తశుద్ధితో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వారి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ అందిచంగా వాటిని పరిశీలించిన ఎస్పీ ఆ సమస్య లను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికా రులు ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ కార్యాలయం తెలిపింది మొత్తం 50 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

కన్నుల పండువగా లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్: హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ ఫాంహౌస్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం లక్ష దీపోత్సవం వైభవోపేతంగా జరిగింది. హర హర మహదేవ, శివనామ స్మరణతో ఫాం హౌస్ ప్రాంగణం మారుమ్రోగింది. ముక్తికాంత సమేత ముక్తేశ్వర స్వామి దేవస్థానం దేవస్థానం అర్చక బందం నేతత్వంలో విశేష పూజా కార్యక్రమాలు, హెూమం జరిగింది. పూజా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పరమేశ్వరుడు, శివలింగం, వెంకటేశ్వర స్వామి, పంచ ముఖ గణనాథుడు, హనుమాన్, షిర్డీ సాయి విగ్రహ ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేద మంత్రోర్ఛరణ మధ్య భక్తి పారవశ్యంతో లక్ష 20 వేల దీపాలతో కార్తీక దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. శివలింగాకతి ఏర్పాటు చేసిన దీపాలను తొలుత పుట్టగుంట సతీష్ కుమార్ తల్లి సీతామహాలక్ష్మీ, సతీమణి రోజా భక్తిశ్రద్ధలతో వెలిగించారు. జెడ్పీ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, పలువురు పారిశ్రామిక వేత్తలు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



సూరిబాబు గాత్రకచేరి

ప్రజాశక్తి -మొవ్వ : మహాకవి క్షేత్రయ్య జన్మస్థలమైన కష్ణాజిల్లా మొవ్వ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో సోమవారం నిర్వహించిన ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కళా రత్న మల్లాది సూరిబాబు (విజయవాడ) తన మైమరపించారు. కేంద్ర పర్యాటక శాఖ సారధ్యంలో వచ్చేనెలలో మూడు రోజులపాటు (10,11,12 తారీ కులలో) విజయవాడలో నిర్వహించే సంగీతోత్సవాలైన ”కృష్ణవేణి సంగీత నీరాజనం’ కార్యక్రమం సందర్భంగా ముందస్తుగా నిర్వ హించిన కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబుతోపాటు కే . రమేష్,ఎస్నార్ వినయ్ (బెంగుళూరు)లు సహకారగాత్ర మాధుర్యంతో ఆలపిం చిన కతులు ప్రేక్షకులను భక్తిలోకానికి తరలించాయి.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కంచికచర్ల: విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం ఎస్ఎఫ్ఐ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడి సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి జగనన్న అమ్మఒడి, వసతిదీవెన, విద్యాదీవెన ఇవ్వాలని డిమాండ్ చేశారు, జిఓ నెంబర్ 77 వెంటనే రద్దు చేసి పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న నాడునేడు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.గోపినాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల అధ్యక్షుడు భూషణం, మండల కార్యదర్శి ఎస్‌కె జాహిదా, అధ్యక్షుడు మాధవ్, నాయకులు ప్రేమ్, గోపి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం కూనపరాజుపర్వ గ్రామంలో బత్తుల నాగేశ్వరరావు ఇంటి దగ్గర నుండి బండారు నాగరాజు ఇంటి దగ్గర వరకు జిజిఎంపి గ్రాంట్ నుండి 5 లక్షలు రూపాయలు సిమెంట్ రోడ్డు పనులకు జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు బోలగాని తిరుపతిరావు, తోటకూర రవిబాబు, పాకాలపాటి ప్రసాద్, వీర్ల శ్రీను, చింత శ్రీనివాస్‌రావు, రాయుడు శ్రీను, లింగినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

సమాచార సేకరణకు క్లౌడ్ కంప్యూటింగ్ దోహదం

ప్రజాశక్తి-మైలవరం: నేటి ఆధునిక ప్రపంచంలో సమాచారాన్ని ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించుకోవటానికి క్లౌడ్ కంప్యూటింగ్ పలు విధాలుగా సహాయపడుతుందని ఎల్విఆర్ సీఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే అప్పారావు అన్నారు. స్థానిక ఎల్బీఆర్ సీఈ కళాశాలలో సోమవారం సిఎస్సి విభాగంలో అమెజాన్ వెబ్ సర్వీ సెస్ క్లౌడ్ ఇన్ రియల్ వరల్డ్ సినారియోపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెజాన్ వెబ్ సర్వీస్ అనేది ఒక క్లౌడ్ ప్లాట్ఫారం అని సాఫ్ట్వేర్ విభాగంలో ఉపయోగించే పలు రకాల అప్లికేషన్స్ ను ఒక సర్వీసెస్ లాగా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ వీరయ్య, డాక్టర్ జయప్రద, కోఆర్డినేటర్లు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

ప్రజాశక్తి-మైలవరం: మహిళా సాధికారతే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మదర్ థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ అన్నారు. స్థానిక మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించాలన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రవాస భారతీయురాలు మేక శ్రీలతని ట్రస్ట్‌కు గౌరవ సలహాదారుగా నియమిస్తూ తీర్మానించామన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వాటర్ ఫౌంటైన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో రూ.12 లక్షలతో వాటర్ ఫౌంటెన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిని 3.5 కోట్ల రూపాయలతో అనేక రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఇటీవల ఆసుపత్రిలో రూ.26 లక్షలతో సిసి రోడ్డు, ప్రధాన గేట్ల పనులు, క్యాంటీన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర, కాంట్రాక్టర్ తిరుమలరావు, గుంజ హుస్సేన్ పాల్గొన్నారు.

త్వరలో హైవే బస్టాండును ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. ఆటోనగర్ సమీపంలో రూ.కోటితో నిర్మిస్తున్న హైవే బస్టాండ్ పనులను సోమవారం శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ విజయవాడ - హైదరాబాద్ సర్వీస్ చేసే ప్రతి బస్సు ఈ హైవే బస్టాండ్ వద్ద ఆగుతుందని దీనివల్ల పట్టణ ప్రజలకు ప్రయాణ భారం తగ్గుతుందని చెప్పారు.

క్రికెట్ విజేత 'ఇండియా-ఎ'

ముగిసిన అండర్-19 పురుషుల అంతర్జాతీయ క్వాడ్రాంగ్యులర్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్, ఇబ్రహీంపట్నం

ఈ నెల13 నుంచి మూలపాడులో బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) పర్యవేక్షణలో నిర్వహించిన అండర్-19 పురుషుల అంతర్జాతీయ క్వాడ్రాంగ్యులర్ క్రికెట్ ఫైనల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. బంగ్లాదేశ్, ఇంగ్లాండ్ జట్లు, ఇండియా-ఎ, ఇండియా-బి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఫైనల్లో ఇండియా-ఎ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు ఏసీఏ జాయింట్ సెక్రెటరీ ఎ.రాకేశ్ ట్రోఫీ అందజేశారు. అనంతరం బిసిసిఐ అబ్జర్వర్లు, స్కోరర్లు, ఇతర ప్రతినిధులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ కౌన్సిల్ మెంబర్లు ఎన్.గీత, జితేంద్రనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

స్కోడా నూతన కార్లు విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: స్కోడా ఆటో ఇండియా అధ్వర్యంలో కుషాక్, స్లావియాలో సెగ్మెంట్ కార్లను మార్కెట్లోకి విడుదల చేసినట్లు స్కోడా డైరెక్టర్ పీటర్ తెలిపారు. ఈ సందర్భంగా స్కోడా సిటీ సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ స్కోడాఫస్ట్ ఫీచర్లను పరిచయం చేసిన వెంటనే, స్కోడా ఆటో ఇండియా రెండు కార్ల యొక్క కొత్త, ప్రత్యేకమైన వెర్షన్‌ను ప్రకటించినట్లు తెలిపారు. ఈ రెండు కార్లు పరిమిత మొత్తంలో ఉత్పత్తి చేస్తామని అన్నారు. అంతేకాకుండా 1.5 టీఎస్ఐ ఇంజిన్‌తో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. కుషాక్, స్లావియాపై క్లాసిక్ బ్లాక్ కలర్‌కు బలమైన డిమాండ్ ఉందని తెలిపారు.

హార్మోన్ల అసమతుల్యతను మహిళలు నివారించుకోవాలి

డాక్టర్ యలమంచిలి సునీత

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, బరువు హెచ్చుతగ్గులు, కొన్ని రకాల వైద్య పరిస్థితులు వంటి అంశాలు క్రమ రహిత నెలసరి రావడానికి దోహదం చేస్తాయని ప్రసూతి, స్త్రీ జననేంద్రియ నిపుణురాలు, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ డాక్టర్ యలమంచిలి సునీత అన్నారు. నెలసరి సరిగా లేని స్త్రీ గర్భవతి అని అనుమానించినప్పుడు ఆమె నిజంగా గర్భం దాల్చిందో లేదో నిర్ధారించడం క్లిష్టంగా ఉంటుందని, ఒత్తిడి, జీవనశైలి, హార్మోన్ల అసమతుల్యత, అధిక వ్యాయామం, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, థైరాయిడ్ డిజార్డర్ ఈ తరహా అనేక అంశాలు క్రమరహిత పీరియడ్స్‌కు దోహదం చేస్తాయన్నారు. రొమ్ము సున్నితత్వం, వికారం, అలసట, తరచుగా మూత్రవిసర్జన వంటి గర్భధారణ లక్షణాలు గర్భం దాల్చిన కొన్ని వారాలలోనే అభివృద్ధి చెందుతాయన్నారు. క్రమరహిత పీరియడ్స్‌తో పాటు ఈ లక్షణాలను అనుభవిస్తే గర్భధారణ పరీక్ష చేయించుకోవడం మంచిదని చెప్పారు.

త్వరలో సర్దార్ చిట్టి కాంస్య విగ్రహం ప్రారంభం : వెలంపల్లి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: త్వరలో సర్దార్ మరుపిళ్ల చిట్టి కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రకటించారు. సోమవారం చిట్టినగర్‌లోని చిట్టి పార్క్‌లో మరుపిళ్ల చిట్టి విగ్రహం వద్ద శ్రీ నగరాల సంఘం అధ్వర్యంలో చిట్టి 126వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిట్టి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నరేంద్ర, దుర్గగుడి మాజీ ఛైర్మెన్ పైలా సోమినాయుడు, ఎన్.వి.రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు శిరం వెంకట్రావు, మజ్జి శ్రీదేవి శ్రీనివాస్, నాగోతి శ్రీనివాసరావు, కొరగంజి భాను, కొరగంజి భాస్కరరావు, పిళ్లా రవి పాల్గొన్నారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ శాసనసభ్యులు సర్దార్ మరుపిళ్ల చిట్టి జీవితం ఆదర్శప్రాయమని పలువురు నాయకులు నివాళులర్పించారు. సోమవారం విజయవాడ కొత్తపేటలోని సర్దార్ మరుపిళ్ల చిట్టి కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యాలయం ఆధ్యక్షులు పోతిన బేసికంతేశ్వరరావు ఆధ్వర్యంలో మరుపిళ్ల చిట్టి 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిన వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, పిసిసి ఉపాధ్యక్షులు వి.గురునాథం మరుపిళ్ల చిట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎపి నగరాల సంఘం అధ్యక్షులు బాయన బాబూజీ (బాజ్జి) అన్నదాన కార్యక్రమం, జనసేన నాయకులు పోతిన మహేష్ వస్త్రదానం ప్రారంభించారు. స్థానిక కార్పోరేటర్ మహాదేవ్ అప్పాజీ కేక్ కట్ చేసి 51వ డివిజన్ కార్పోరేటర్ మరుపిళ్ల రాజేష్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంఓల పిసిసి ప్రధాన కార్యదర్శులు షేక్ అన్సారీ, ఖుర్షీదా బేగం, షేక్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్ మరుపిళ్ల చిట్టి పార్కు వద్ద ఉన్న సర్దార్ చిట్టి విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ బుద్దా వెంకన్న, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు గుర్రం కొండ, కొట్టేటి హనుమంతురావు పాల్గొన్నారు. నగరాల సంక్షేమ సంఘంలి ఆధ్వర్యంలో కేఎల్ రావు నగర్‌లోని చిట్టి పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, మరుపిళ్ల చిట్టి మనవడు గుజ్జారి అమర్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయకులు దర్శి వాసు, వివికె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో టీచర్లను తప్పించేందుకు కుట్ర : బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఉపాధ్యాయులపై జగన్ ప్రభుత్వం దాష్టీకం ప్రదర్శిస్తోందని టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్ బేగ్ ధ్వజమెత్తారు. సోమవారం టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదో ఒక సాకుతో ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి తప్పించాలనే కుటిలయత్నాలకు బలం చేకూరేలా జగన్ సర్కారు తాజాగా ఛార్జ్ మెమోలకు శ్రీకారం చుట్టిందని విమర్శించారు. పిల్లలకు పాఠాలు సరిగ్గా చెప్పడం లేదని, సకాలంలో స్కూళ్లకు రావడం లేదనే సాకుతో జగన్ సర్కారు ఉపాధ్యాయులకు చార్జ్ మెమోలు జారీ చేస్తోందన్నారు. ఎన్ని ఎత్తుగడలు, కుయుక్తులు పన్నినా ప్రజా కోర్టులో జగన్ సర్కారుకు ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బూర కనకరావు, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, పొనుగుపాటి చిన్న సుబ్బయ్య పాల్గొన్నారు.

టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్

టిడిపి ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత మీర్జా ముజాఫర్ బేగ్ నియమితులయ్యారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్, ఎంపి కేశినేని శ్రీనివాస్ సిఫార్సు మేరకు బేగ్‌కు నియామక పత్రాన్ని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎం బేగ్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి తీసుకురావడమే తన ముందున్న ప్రథమ కర్తవ్యమని అన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామసభ

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని వినగడప గ్రామంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులపై సోమవారం సామాజిక తనిఖీపై గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ శాఖ డిఆర్పి కే సీమరాజు మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం రూ.59 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెమటా ఉమాదేవి, సొసైటీ ఛైర్మన్ పి ఆంజనేయులు, నాయకులు పరిటాల శ్రీనివాసరావు, ఎన్ఈ ఆర్జిఎస్ ఈసీ ఎం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.